క్లుప్తంగా

శిల్పారామంలో ఆట-పాట



శిల్పారామంలో చిన్నారుల నృత్యం

కడప కల్చరల్ : కడప శిల్పారామంలో ఆదివారం ఆటవిడుపు కార్యక్రమంలో భాగంగా స్థానిక వరల్డ్ ఆఫ్ డ్యాన్స్ అకాడమి చిన్నారులు ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రాచుర్యం పొందిన సినీగీతాలు, జానపద పాటలకు హుషారు గొలిపే నృత్యాలు ప్రదర్శించారు. వారు ప్రదర్శించిన కామెడీ స్కిట్లకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. శిల్పారామయం పాలనాధికారి శివప్రసాద్‌రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. శిల్పారామంలో ఇటీవల ఏర్పాటు చేసిన పలు ఆకర్షణలను చూసేందుకు సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పాకా సురేష్‌కు పరామర్శ



పాకా సురేష్‌తో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు, 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్‌ను కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి పరామర్శించారు. శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఆదివారం అక్కాయపల్లెలోని పాకా స్వగృహానికి ఎంపీ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు, యాజమాన్యం

వైవీయూ : కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఆదివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ జి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీ విద్య ఎంతో కీలకమన్నారు. శ్రద్ధగా చదువుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. మనం సాధించే డిగ్రీ పట్టా కేవలం పట్టాగానే కాకుండా విలువలతో కూడిన జీవితం, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేలా ఉండాలన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అంతకు మునుపు విద్యార్థులతో కడప నగరంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీబీఏ విభాగాధిపతి ఎస్.కరీముల్లా, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ పి.సి.హెచ్.ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



సుబ్బరాయుడుకు ఆర్థిక సాయం అందిస్తున్న వడ్డెర సంక్షేమ సంఘ నాయకులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై శస్త్ర చికిత్సలు చేయించుకున్న నంద్యాల సుబ్బరాయుడుకు కడప వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు ఆర్థికసాయం చేశారు. ఆదివారం సాయంత్రం సుబ్బరాయుడు కడప చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఉండగా ఆయనను పరామర్శించారు. అనంతరం రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుబ్బరాయుడు పాత్రికేయునిగా, వడ్డెర కుల సంఘం నాయకుడిగా, ఆ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శిగా విశేష సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వడ్డెర సంక్షేమ సంఘము నాయకులు గంప వీరయ్య, జి.రమణయ్య, చంద్రగిరి నారాయణ, దేరంగుల సుబ్బరాయుడు, బత్తల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి



మాట్లాడుతున్న కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మధుసూదన్

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఎన్నికల ప్రక్రియలో భాగంగా తమకు కేటాయించిన విధులను అధికారులు, సిబ్బంది బాధ్యతగా నిర్వర్తించాలని కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మధుసూదన్ తెలిపారు. ఆదివారం నగరంలోని గాంధీ నగర్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు డెమో బ్యాలెట్ బాక్సులు, ఈవీఎం, వీవీ ప్యాడ్ చూపిస్తూ వాటి నిర్వహణ ఎలా చేపట్టాలనే అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించారు.

దార్శనికుడు బీఆర్ అంబేడ్కర్



కడపలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, నాయకులు



యోగివేమన విశ్వవిద్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో అధికారులు



వైఎస్సార్ ఏఎఫ్‌యూలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

- ఘనంగా బి.ఆర్.అంబేడ్కర్ జయంతి
- డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎంతో గొప్ప దార్శనికుడని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక 10వ డివిజన్‌లోని ముత్రాసుపల్లెలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని, అంటరానితనం, కుల నిర్మూలనకు వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేశారన్నారు. భారత దేశ మొదటి న్యాయశాఖామంత్రిగా పని చేయడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పక్షపాతిగా ఉంటూ వారిని రాజకీయంగా, సామాజికంగా, అభివృద్ధి పరంగా ఉన్నత స్థానానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్, నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు, 10వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున, పార్టీ నాయకులు పి.జయచంద్రారెడ్డి, ఎస్.సుబ్బారెడ్డి, వేణుగోపాల్ నాయక్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

- కడప నగరంలోని శంకరాపురం ట్రాన్స్‌కో నిలయంలో ఎలక్ట్రిసిటీ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీకే వీరభద్రయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సీఎస్ఆర్ మూర్తి, వెంకటేశ్వర్లు, డీఈలు రమణ, నాయుడు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు చెన్నయ్య, అంజనేయులు, రాధాక్రిష్ణన్ తదితరులు పాల్గొన్నారు.
- సీమాంధ్ర దళిత ప్రజాసేన ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రజాసేన అధ్యక్షులు పి.సుబ్బరాయుడు, కార్యవర్గసభ్యులు పి.బాలు, నగర అధ్యక్షుడు పి.సుబ్బరాయుడు పాల్గొన్నారు.
- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. బ్యాంక్ సంక్షేమ సంఘం ప్రాంతీయ కార్యదర్శి వంశీ, సీనియర్ ఉపాధ్యక్షుడు గరుడయ్య, సీఎంలు రంజిత్, సుశీల, కిరణ్ పాల్గొన్నారు.

సామాజిక మార్పునకు మార్గదర్శకుడు

వైవీయూ : బహుముఖ వ్యక్తిత్వం కలిగిన న్యాయనిపుణుడిగా, విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా మనదేశానికి, సమాజానికి విశేషమైన కృషి చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సామాజిక మార్పునకు మార్గదర్శకుడని వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య కీర్తించారు. ఆదివారం యోగివేమన విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేడ్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని అంబేడ్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేశారన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయాలను స్వీకరించి మనదేశ సమగ్రాభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఆకాంక్షించారు. వైవీయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎస్.ఈశ్వరరెడ్డి, అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఏజీ దాము, మేనేజ్‌మెంట్ విభాగం డీన్ ఆచార్య వై.సుబ్బరాయుడులు మాట్లాడుతూ అంబేడ్కర్ జీవితంలోని ప్రధాన అంశాలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బి.గంగయ్య, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

ఏఎఫ్‌యూ : రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేడ్కర్ నాయకత్వ లక్షణాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు వచ్చినా ఉన్నత చదువులు చదివిన ఆదర్శమూర్తి అంబేడ్కర్ అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ వై.పవన్‌కుమార్‌రెడ్డి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రదీప్‌కుమార్, ఉదయప్రకాష్‌రెడ్డి, రమాదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం

కడప కడప సెవెన్‌రోడ్స్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ దేవానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం ప్రతినిధులు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు ఏపీ దళిత మిత్ర సంఘం ఆధ్వర్యంలో కడప నగరం తిలక్ నగర్ యశ్వంత్ మెమోరియల్ స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కై పు రామాంజనేయులు, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మురహరి ప్రవీణ్ కుమార్, గ్రేటర్ రాయలసీమ కన్వీనర్ ఆంజనేయులు, జిల్లా కన్వీనర్ ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశయాలు నెరవేర్చాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేంద్ర బాబు పేర్కొన్నారు. నగరంలోని బాలాజీ నగర్ ఎస్సీ ప్రభుత్వ వసతి వసతి గృహంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు నవీన్, రెడ్డయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ భారత రాజ్యాంగం కోసం చేసిన పోరాటాలు ఎన్నటికీ మరువలేనివని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ అపర ప్రపంచ మేధావి అని, భారత రాజ్యాంగ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర, గంగా సురేష్, మునయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పాలిట ఆశా కిరణంగా వెలిగారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఇందిరా భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ప్రధాన కార్యాలయంలో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అందరి వాడని కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ పేర్కొన్నారు. నగరంలోని పోస్టల్ ప్రధాన కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ ప్రెసిడెంట్ పురుషోత్తం, ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

కడప కల్చరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కడప నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా అంబేడ్కర్ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, జిల్లా కేంద్ర గ్రంథాలయం ఉప గ్రంథాలయ అధికారి పవన్ కుమార్, లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జీ, సుబ్రమణ్యం, రికార్డ్ అసిస్టెంట్స్ రాంప్రతాప్, సుబ్బమ్మ, రమణ ఇతర ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

కడప ఎడ్యుకేషన్ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఆయన నేటి యువతకు ఆదర్శప్రాయుడని పాఠశాల విద్య ఆర్‌జేడీ ఎద్దుల రాఘవరెడ్డి పేర్కొన్నారు. కడప కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంఈఓ పాలెం నారాయణ పాల్గొన్నారు.

ఆపస్ ఆధ్వర్యంలో...

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు ఘన నివాళి అర్పించారు. కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, రెడ్డెయ్య, రఘుప్రసాద్, శ్రీనివాసులరెడ్డి, రమణారెడ్డి, హరినాథరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో..

అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమ సమాజ నిర్మాణానికి అందరూ తోడ్పడాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్‌బాషా అన్నారు. కడప కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ కడప రీజియన్ కన్వీనర్ అబ్దుల్‌వాజీద్, కడప నగర అధ్యక్షులు సాధిక్‌అలీ, జిల్లా నాయకులు సునీల్‌కుమార్, సికిందర్, ఫక్ఱుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీఎఫ్ ఆధ్వర్యంలో..

సామాజిక న్యాయం, సమానత్వానికి అంకితమైన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు అన్నారు. కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుపాకుల మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర, రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారు క్రిష్టఫర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ప్రసాద్, మదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌బీ ఆధ్వర్యంలో..

కడప ప్రకాష్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌లో ఏఐఎస్‌బీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, నాయకులు వినోద్, సాగర్, రఘు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

భారతదేశ నవ నిర్మాణానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశేష కృషి చేశారని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న అన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో..

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతిని కేఎస్ఆర్ఎం, కేఎల్ఎం ఇంజినీరింగ్ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండీ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్స్ వీఎస్ఎస్ మూర్తి, రత్నమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎస్‌యూ ఆధ్వర్యంలో..

కడప పీఎస్‌యూ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శి గోపీ, ఆర్ఎస్‌పీ నాయకులు నరసింహా, రేవలేసనరీ యూత్ ఫ్రంట్ జిల్లా కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యాలయంలో..

కడపలోని యూటీఎఫ్ కార్యాలయంలో రాజ్యాంగ పరిరక్షణ– సామాజిక బాధ్యత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ జగదీశ్వరరెడ్డి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా సహాధ్యక్షులు రవికుమార్, సుజాతరాణి, జిల్లా కార్యదర్శులు పర్వీన్, ఏజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్యమేరీ నాయకులు పాల్గొన్నారు.

అనిర్వచనీయం

కడప కోటిరెడ్డిసర్కిల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అనిర్వచనీయమని ఏపీ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు జాకట విజయ శేఖర్ కొనియాడారు. కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాలమహానాడు కడప నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యారాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షుడు ఇల్లూరి సురేష్, జిల్లా కార్యదర్శి పాలెం సంజీవయ్య, బీసీ నాయకులు భాస్కర్, మహిళా నగర అధ్యక్షురాలు శిరీష, ఆర్లగడ్డ సురేష్, జాకట దినేష్, దీపక్, చంద్రాయుడు, రాజు, ధీరజ్, మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అమరావతి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటి దివాకర్‌బాబు, దేవరపల్లి జ్ఞాన ప్రకాశం, శేఖర్, అరుణకుమారి, విల్సన్, మహేష్, ప్రేమానంద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో..

మరియాపురంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం భారతదేశంలో పరిఢవిల్లే విధంగా చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన మహనీయుడు అంబేడ్కర్ అన్నారు. కార్యక్రమంలో జీఎంలు పీఆర్ పడ్గేట్వార్, రాజేంద్రన్, గిరి, ఏపీజీబీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని శంకరాపురం సాంఘిక సంక్షేమ శాఖ మహిళా వసతి గృహానికి ఇన్వెర్టర్‌ను అందజేశారు.

ఆదర్శనీయం

కడప రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయమని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం, ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నేతలు అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మెగా వైద్య శిబిరాన్ని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ రవికుమార్, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ధనుంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో కేవీ రమణ, డాక్టర్ గురవయ్య, బాబు మోసెస్, గరుడయ్య, రాజన్న, చంద్ర, నాగ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో..

మహ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాన్నోలు సుబ్బరాయుడు, పచ్చారం బాలసుబ్బయ్య, ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీ ఆధ్వర్యంలో..

మహజన రాజ్యం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు సంగటి మనోహర్, షేక్ అమీన్, సంగటి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, త్రివిక్రమ్, కళ్యా సుధాకర్, పస్తుం అంజి, పల్లా నరసింహరావు, పట్టుపోగుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పాఠశాల విద్య ఆర్‌జేడీ రాఘవరెడ్డి



కలెక్టరేట్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు



ఇన్వెర్టర్‌ను అందజేస్తున్న ఏపీజీబీ అధికారులు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



సీపీఐ కార్యాలయంలో..



ఆర్ఎస్‌వైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో..



ఆపస్ నాయకుల ఆధ్వర్యంలో...



ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో..



ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్‌టీఎఫ్ ఆధ్వర్యంలో..



ఏఐఎస్‌బీ ఆధ్వర్యంలో...



కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో....



యూటీఎఫ్ ఆధ్వర్యంలో...



రక్తదానం చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు

జగన్‌ను మళ్లీ సీఎం చేసేందుకు 'మేమంతా సిద్ధం'

- ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా
- సీఎంపై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రచారం

కడప కార్పొరేషన్ : ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా అన్నారు. ఆదివారం స్థానిక 10వ డివిజన్‌లోని భాగ్యనగర్ కాలనీ, ముత్రాసుపల్లెలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. విజయవాడలో నిన్న ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ డిప్యూటీ సీఎంతోపాటు పార్టీ శ్రేణులంతా నల్లబ్యాడ్జీలు ధరించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన ఈ దుశ్చర్యను తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక ఇలా కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం వైఎస్ జగన్ దేవున్ని, ప్రజలను మాత్రమే నమ్ముకున్నారన్నారు. ఆ పైనున్న దేవుడు, ఐదుకోట్ల మంది ప్రజలే ఆయన్ను కాపాడుకుంటారని తెలిపారు. ఐదేళ్లుగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల ఇంటివద్దకే చేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఆ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. 57 నెలల పాలనలో ప్రజల సంక్షేమం కోసం 130 సార్లు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నగదు జమ చేసిన ముఖ్యమంత్రి కోసం ప్రజలు రెండు బటన్లు నొక్కి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్, 10వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నాయకులు అహ్మద్‌బాషా, ఎస్.సుబ్బారెడ్డి, పి.జయచంద్రారెడ్డి, బంగారు నాగయ్య, సీహెచ్ వినోద్, వేణుగోపాల్ నాయక్, దాసరి శివప్రసాద్, పవర్ అల్తాఫ్, బాలస్వామిరెడ్డి, బండి ప్రసాద్, మదన్మోహన్‌రెడ్డి, సుభాన్‌బాషా, మున్నా, మధు, పస్తం అంజి, లక్ష్మినారాయణ, కేసీఆర్, పేట నాగరాజు, బాలక్రిష్టారెడ్డి, డాక్టర్ శివానాయక్, షఫీవుల్లా, గోపాలక్రిష్ణ, మహిళా నేతలు రత్నకుమారి, టీపీ వెంకట సుబ్బమ్మ, ఉమామహేశ్వరి, బండి మరియలు, తులశమ్మ, సునీత, వెంకట సుజిత, మల్లీశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



10వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

'వైఎస్ అభిమానులు తలుచుకుంటే మీరు తిరగలేరు'



మాట్లాడుతున్న వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జాషువా

కడప కార్పొరేషన్: వైఎస్ అభిమానులు తలుచుకుంటే ప్రతిపక్షపార్టీల నాయకులు రాష్ట్రంలో ఎక్కడా తిరగలేరని వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎం.జాషువా హెచ్చరించారు. ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక పక్షపాతి, నవరత్నాల రూపకర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో శనివారం జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది కచ్చితంగా టీడీపీ ముసుగులో ఉన్న రౌడీలే చేశారని, వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పద్ధతులు మంచిది కాదని పేర్కొన్నారు. తమ నాయకుడు ఇలాంటి హింసను ప్రేరేపించడని, లేదంటే మీకు తగిన శాస్తి చేసి రాష్ట్రం నుంచి తరిమి కొట్టేవాళ్లమన్నారు. చంద్రబాబు లాంటి వారు అధికారం చేపడితే ప్రజలను రోడ్లపై కూడా తిరగనివ్వరని, అప్పుడు పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి చంద్రబాబును, టీడీపీ రౌడీలను పర్మినెంట్‌గా సాగనంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీయూసీ నగర అధ్యక్షుడు ఏ1 నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు డి.నరసింహా పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో హింసకు తావీయకండి

కడప కల్చరల్ : ప్రజాస్వామ్యంలో హింసకు తావివ్వరాదని న్యూ నేటివ్ కృపా చర్చి పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ అన్నారు. ఆదివారం స్థానిక బిల్టప్ వద్దగల ఈ చర్చిలో ఆయన విశ్వాసులతో కలిసి నిన్నటి దాడిలో గాయపడిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్షేమం, ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ఎవరూ కాదనలేరు గనుక మంచి ఆదరణ లభిస్తోందన్నారు. హింసకు తావు లేకుండా చూడాలన్నారు. హింస వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రవితేజ, రవి, సుధాకర్, అగస్టీన్, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.